

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 09 | జనవరి | 2023 | పేజీలు : 4


# కోట్ల సొమ్ము... తాత్కాలిక పనులకేనా....?











**గొల్లగట్టుపై కనిపించని శాశ్వత అభివృద్ధి**
**జాతర సమయంలోనే**
**తూతూ మంత్రంగానే పనులు**
**తాత్కలిక వసతుల పేరా మాయజాలం**
**వృధా అవుతున్న సర్కార్ నిధులు**
**ప్రతి సారీ ఇదే తంతు మామూలే**
**మంత్రి వర్యా..... జర దృష్టి సారించరూ...!**

**సూర్యాపేట జనవరి 08 మనం ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచింది దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి జాతర(పెద్దగట్టు)కు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి తమ మొక్కులు తీర్చుకునేందుకు లక్షలాదిగా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సంవత్సరం కూడా జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం వసతులను ఏర్పాటు చేయాలని మంత్రి కృషితో రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 కోట్ల ను జాతర అభివృద్ధి పనులకు మంజురు చేసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటి నుండి ప్రతి ఏడాది దేవాలయ అభివృద్ధి నిధులు పెంచుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో ఆ పనులకు కాంట్రాక్టర్‌లు మాత్రం నిర్మాణం పేరా తూతూ మంత్రంగా పనులను చేసి అభివృద్ధి నిధులను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.... నేటికి పెద్ద గట్టు జాతర పరిసర ప్రాంతాలలో శాశ్వత అభివృద్ధి పనులు మచ్చుకైన కనిపించడంలేదు. గత జాతరలో ప్రభుత్వం కేటాయించిన రూ.2 కోట్లకు పైచిలుకు నిధులను కేటాయించింది. ఆయా మొత్తాలతో తత్కాలిక అభివృద్ధి పనుల పేరా గుత్తేదారులు శాశ్వత పనులు చేయకపోవడం, చేసిన అంతోఇంతో పనులు నాసిరకంగా దర్శనమిస్తున్నాయి. కానీ తీసుకున్న బిల్లులు మాత్రం శాశ్వత అభివృద్ధి పనుల ధరలకు ఏమాత్రం తీసిపోకుండా బిల్లులు ఎత్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యతలేని పనుల కారణంగా ప్రతి సంవత్సరం అవే పనులను చేస్తుండటం..... ప్రస్తుతం జాతర పరిసర ప్రాంతాలను గమనించినట్లైతే ముఖ ద్వారం నుండి వేసిన సిసి రోడ్లు నిర్మాణం గుడి వెనుక భాగం వరకు కంకర తేలి రోడ్డు గుంతలమయంగా మారింది. అది కాకుండా నాలుగు చోట్ల 4లో...

## కన్నుల పండువగా ధనుర్మాస శోభాయాత్ర

- హంస, గజ, అశ్వ, గరుడ,కల్పవృక్ష, హనుమంత, వాహనాలపై ఉత్సవమూర్తుల ఊరేగింపు
- మహిళా భక్తుల మంగళహారతులు
- అలరించిన భక్తి గీతాల గానలహరి





**హుజూర్‌నగర్, జనవరి8 మనంన్యూస్ః** పట్టణంలోని శ్రీ వేణుగోపాలసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా అత్యంత వైభవంగా శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులే బోయిలుగా దివిటీల వెలుగుల్లో తెల్లవారుజామున మహిళా భక్తుల మంగళహారతులతో సన్నాయి మేళాల తాళాలతో ఉత్సవమూర్తులు హంస, గజ, అశ్వ, గరుడ, కల్పవృక్ష, పెరువాళ్ళు, వాహనాలపై ఉత్సవమూర్తులను దేవాలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి 108 దివిటీల వెలుగులతో మహిళలు హారతులు, కోలాట బజనలతో 4లో...

## కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పి కొట్టాలిః మంత్రి



**సూర్యాపేట టౌన్ జనవరి 08 మనం న్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టు కోలేకనే కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని, వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన టిఆర్‌వికెఎస్ హెచ్-58 ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రవేశపెట్టడం, ప్రపంచమంత రాష్ట్రంవైపు చూస్తుందని ఇది నచ్చని కేంద్రం తన కుట్రలో భాగంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రానియ్యకుండా అనేక సమస్యలు సృష్టిస్తుందని అన్నారు. ప్రపంచ ఆహారసూచిలో భారత దేశం 111వ స్థానంలో ఉందని, ప్రధాని మోడీ పాలనలో కార్పోరేట్ వ్యక్తుల ఆస్తులు పెరుగుతుంటే, దేశంలోని ప్రజలు కనీస అవసరమైన ఆహారంలేకుండా అవస్థలు పడుతున్నారని అన్నారు. రైతులకు ఎక్కడలేని విధంగా 24 గంటల కరెంట్ ఇస్తు, వారికి ప్రతి సంవత్సరం రూ. 10వేలు పంట రుణంగా ఇస్తు, రైతుబీమాను ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, ముఖ్యమంత్రి అందరి కష్టాలు తెలిసునని కనుకనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే దూర దృష్టిలో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని పేర్కోన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది, కార్మికులు కరోనా కష్టకాలంలో కూడా ప్రాణభయంలేకుండా ప్రజలకు సేవ చేశారని ఇది అభినందించాల్సిన విషయమని అన్నారు. విద్యుత్ శాఖల వారి కష్టాలు మీ కన్నా, నాకన్నా ముఖ్యమంత్రి కేసిఆర్‌కు బాగా తెలుసునని, మీకున్న సమస్యలను కూడా ఒక్కోటిగా తీరుస్తు వస్తున్నారని, ఇంకా ఉన్న సమస్యలను కూడా పూర్తిగా పరిష్కరిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల విద్యుత్‌కు మీటర్లు తగిలించాలని అంటున్న విషయం, ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పాలని చూస్తుందని, దీనిని అడ్డుకుంటున్న రాష్ట్రం తెలంగాణ కనుకనే ఇక్కడికి రావాల్సిన నిధులను ఇవ్వకుండా అడ్డుకుంటుందని ఇలా కేంద్రం చేస్తున్న కుట్రను గ్రామాలస్థాయి నుండి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైది రెడ్డి, ఆ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ జాన్సన్, సెక్రటరీ కోడూరి ప్రకాశ్, టిఎస్ఎస్‌పిడిసిఎల్ చైర్మన్ రఘుమారెడ్డి, జిల్లా సెక్రటరీ పిన్నని మల్లికార్జున్, రమేష్‌బాబు, శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, సంఘం సభ్యులు, ఉద్యోగులు, తదితరులు పాల్గోన్నారు.

## పీఆర్‌టియూ క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుమలగిరి, జనవరి08(మనం న్యూస్):** పీఆర్‌టీయూ తిరుమలగిరి మండలశాఖ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా శాఖ అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి, మున్సిపాలిటి వైస్ చైర్మన్ సంకేపలి రఘునందన్‌రెడ్డి, జిల్లాశాఖ మాజీ అధ్యక్షులు విశాఖ కృపాకర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు కె. కృష్ణమాచారి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు జి. లక్ష్మణ్‌రావు, తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు ఆలకుంట్ల రాములు, ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి అశోక్‌రెడ్డి, నాగారం మండల అధ్యక్షులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కె. రమేష్, జిల్లా కార్యదర్శి వెంకట్రామనర్సమ్మ, సుందర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటయ్య, వెంకన్న, రాంధన్, సత్తిరెడ్డి, ఆసిప్, అలి, జమీల్, షరీప్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలకు తరలివెళ్లిన నడిగూడెం పాత్రికేయులు



**నడిగూడెం, జనవరి08(మనం న్యూస్):** జనవరి 8,9,10వ తేదిలలో రాష్ట్ర రాజధాని హైదరా బాద్‌లోని పటాన్‌చెర్వులో గల జీఎంఆర్ కన్వెన్షన్‌హాల్లో జరిగే టియుడబ్ల్యూజే(హెచ్-143) రాష్ట్ర ద్వితీయ మహాసభ మరియు జాతీయ ప్లీనరిలకు నడిగూడెం ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆదివారం తరలివెళ్లారు. సభలకు బయలుదేరిన వారిలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు మహేష్, మహమ్మద్ అఫ్జల్, ఏనుగుల వీరాంజనేయులు, గుండు శ్రీను, వేపూరి సుదీర్, రాంబాబు, సందీప్, చిరందాస్, ప్రభాకరాచారి, ఉపేందర్, రఫీ, లక్ష్మణ్, చారాల వెంకటాచారి, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత





**జాజిరెడ్డిగూడెం, జనవరి08(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ వాటర్‌మెన్ సైదుల సోమనర్సయ్య అనారోగ్యంతో మరణించారు. ఆయన కుమారుడైన సైదుల మహేష్‌కు తన తోటి మిత్రులు 2007-2008 ఎస్ఎస్‌సీ బ్యాంచ్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి రూ. 33000/- ఆర్థిక సాయంను కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ దుర్గామాత కమిటీ వారు రూ. 9500/- కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్‌సీ బ్యాంక్ 2007-2008 విద్యార్థులు మరియు దుర్గామాత కమిటీ సభ్యులు కీర్తి చందన్, కుంభం బన్ని, శిగ నసీర్‌గౌడ్‌లు ఉన్నారు.

## కౌలు రైతులకు బీమా తీసుకోస్తాం: చెవిటి

**సూర్యాపేట టౌన్ జనవరి 08 మనం న్యూస్:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులకు బీమా తీసుకోస్తామని డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హాత్ సే హాత్ జోడో అభియాన్ మండల, బ్లాక్, అధ్యక్షుల సన్నాహక సమావేశంలో పాల్గోని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేస్తామని, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫి చేస్తామన్నారు. ఈ సందర్భంగా భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ ప్రజల, రైతుల సమస్యలను తెలుసుకుంటు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారని తెలిపారు. జోడో యాత్ర ముగింపును కొనసాగిస్తు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే దేశవ్యాప్తంగా చేపడుతున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 26 నుంచి ప్రతి ఇంటికి, ప్రతి గడపకు రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిపాటి నర్సయ్య, రాజయ్య, అని రెడ్డి రాజేందర్, కోతి గోపాల్‌రెడ్డి, తూముల సురేష్, అవిలమల్లు, ధారవత్ వీరన్న, కందాల వెంకట్‌రెడ్డి, కరుణాకర్, తదితరులు పాల్గోన్నారు.




## రాములు ఆశయ సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే

### గౌడుకొండ్ల గ్రామ శివారులో బాదేపల్లి రాములు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**చింతపల్లి జనవరి 8(మనం న్యూస్):** చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామానికి చెందిన స్వర్గీయ బాదేపల్లి రాములు ఆశయ సాధనకు కృషి చేయాలని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా గౌడుకొండ్ల గ్రామశివారుల్లోని వారి స్వంత భూముల్లో రాములు ప్రథమ వర్ధంతి పురస్కరించుకొనివిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅథిగా పాల్గొని పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు మాట్లాడుతూ.రాములు ఉత్తమ స్వభావం కల్గి ఉండి ప్రజలతో మమేకంగా ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ యార్డు డైరెక్టర్ బాదేపల్లి శ్రీదేవి నిరంజన్ గౌడ్, లాలు గౌడ్ సైదమ్మ, (తల్లి) అంజమ్మ, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కంకణాల ప్రవీణ, చింతపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, నాంపల్లి రైతు బంధు అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ ఛైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్, ఉడుత అక్రంయాదవ్, అండేకార్ ఆశోక్, గ్యార పోషయ్య, జిట్ట జగదీష్, గడ్డం శేఖర్ గౌడ్, మల్లోజు గోపి, పోలేపల్లి నరేష్ పాల్గొన్నారు.

**రాములు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బిల్యానాయక్**

చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామానికి చెందిన బాదేపల్లి రాములు(స్వర్గీగ) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కేతావత్ బిల్యానాయక్ పాల్గొని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాములు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని వారి స్వంత భూముల్లో ఏర్పాటుచేసిన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వూరే లక్ష్మణ్, మాజీ ఎంపీటీల ఫోరం మండలాధ్యక్షుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, ఎండి.ఖలీల్, రామిని నగేష్, చింతల మదారు, కిరణ్ నాయక్, లక్ష్మీనారాయణ, రవి, బోదాసు లింగం, నేనావత్ జైపాల్ నాయక్, నరేందర్, మణీ, కిరణ్ నాయక్ పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలి

### - బీసీ సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ మోడేపల్లి కృష్ణమాచారి



**హుజూర్‌నగర్,జనవరి8,మనంన్యూస్:** బీహార్ ఆదర్శంగా తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా కలుగణన చేపట్టాలని బీసీ సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ మోడేపల్లి కృష్ణమాచారి డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య బీసీనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ.... ఈనెల 21న బీహార్ రాష్ట్రంలో కులగణన చేపట్టనున్నారని దీన్ని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకోవాలని కులగణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెసుస్తాయని బడ్జెట్లో కూడా ఆయా కులాల అభివృద్ధికి నిధులు కేటాయించడం సులభతరం అవుతుందని ఏ కులం శాతం ఎంత ఉంటే చట్టసభల్లో ఆ కులానికి అన్ని సీట్లు కేటాయిస్తానికి రాజకీయ పార్టీలకు కూడా మంచి అవకాశం దొరుకుతుందని, ఏకులం శాతం ఎంత ఉంటే ఆ కులానికి అంత బడ్జెట్ చట్టసభల్లో అన్ని సీట్లు కేటాయిస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది 56శాతం ఉన్న బీసీలకు కేవలం 17శాతం సీట్లు మాత్రమే కేటాయిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబుగౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇంఛార్జ్ ధూళిపాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు గడ్డం అంజి, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ గౌరవ అధ్యక్షులు కోళ్లపాటి వెంకటేశ్వర్లు, పట్టణ కమిటీ సభ్యులు రాయల వెంకటేశ్వర్లు, సైదయ్య, వెంకటేశ్వర్లు, చిన్నసైదులు, నర్సింహచారి, శేఖర్, బండి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి



**వలిగొండ, జనవరి8 (మనం న్యూస్):** పహిల్వాన్‌పురం రెడ్లరేపాక గ్రామాల మధ్యన అసంపూర్తిగా ఉన్న మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా వెంటనే మార్చాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, యిర్క శ్రీశైలంరెడ్డిలు డిమాండ్ చేశారు. పహిల్వాన్‌పురం గ్రామంలో సిపిఎం శాఖ సమావేశం వనగంటి స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా సిర్పంగి స్వామి, శ్రీశైలంరెడ్డిలు మాట్లాడుతూ పహిల్వాన్‌పురం, రెడ్లరేపాక గ్రామాల మధ్య ఆఫ్ కిలోమీటర్ లోపు మెటల్‌రోడ్డు ఉండటం వల్ల ఇరు గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం, అధికారులు మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో అర్హులైన పేదలకు 3లక్షల రూపాయల ఇండ్లను మంజూరు చేయాలని, అర్హత కలిగిన వారికి పెన్షన్‌ల దరఖాస్తులు స్వీకరించాలని, జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రహరిగోడను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శివర్గసభ్యులు కలుకూరి రామచందర్, కార్యదర్శి బొడ్డుపల్లి బిక్షపతి, సహాయ కార్యదర్శి కృష్ణస్వామి, నాయకులు రేపాక ముత్యాలు, ధనుంజయ, లక్ష్మమ్మ, మైసమ్మ, చంద్రయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల సొమ్ము....
# తాత్కాలిక పనులకేనా.....?

(మొదటి పేజీ తరువాయి)

ఖాళీ సిమెంట్ రేకులతో నిర్మించిన మరుగు దొడ్లు అస్తవ్యస్తంగా మారాయి. గతంలో కాంట్రాక్ట్ చేసిన గుత్తేదారుడు కనీసం సిమెంట్, కంకర, ఇనుప సువ్వలతో స్లాబ్ చేయకపోవడం, ఎత్తిన బిల్లు మాత్రం స్లాబ్‌కు అయ్యే ఖర్చును చూపించి, బిల్లులు ఎత్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే గుట్ట చూట్టు నాలుగు దిక్కుల టైల్స్‌తో కుళాయిని ఏర్పాటు చేసి భక్తుల దాహార్తిని తీర్చేందుకు నిర్మించారు. కానీ వాటికి నల్లాలు శాశ్వతంగా ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేయలేదు. అట్టి త్రాగు నీటి కుళాయిలు పెచ్చులూడి నల్లాలు లేకుండా ధర్శనమిస్తున్నాయి. ప్రతి సారి ప్రభుత్వం విడుదల చేసే నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు మాత్రం చేయడలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను మొక్కుబడిగా పనులు చేసి సదరు గుత్తేదారులు బిల్లులు ఎత్తుతున్నారే తప్ప మౌళిక వసతుల శాశ్వత కల్పనలో ఒక అడుగు ముందుకు పది అడుగులు వెనుకకు అన్న చందంగా జాతర అభివృద్ధి పనులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఇదే తంతుగా నాసిరకం పనులు చూపించి ప్రభుత్వ విడుదల చేసే నిధులకు గండి కొడుతున్నారని, అటు ప్రతి పక్షాలతో పాటు ప్రజల్లో కూడా మెదులుతున్న ప్రశ్న.

**మంత్రి దృష్టి సారించడం అవశ్యం......**

లింగమంతుల జాతర ఏర్పాట్లలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులను తెచ్చుకోవడంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. గత జాతర సమయంలో రూ. 2 కోట్ల పై చిలుకు నిధులు మంజురు కాగా ఈ సారి దానికి రెట్టింపు అంటే రూ. 5కోట్ల నిధులను సర్కార్ నుండి మంజురు చేయించి తన ప్రత్యేకతను చాటుకున్నారు. దీంతో యాదవ సోదరులు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అలాగే గుట్టపై, గుట్ట సమీపంలో శాశ్వత నిర్మాణాలకు శ్రీకారం చుడితే, ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా బాసిల్లే అవకాశం ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. గట్టు పక్కనే చెరువు ఉన్న నేపథ్యంలో దానిని కూడా ట్యాంక్‌బండ్‌గా రూపుదిద్దితే జాతీయ రాహదారి వారిగా కొత్త శోభ సంతరించుకోవడంతో పాటు, ఇక్కడికి సందర్శకులు వచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి వర్యులు తమ దృష్టి పెట్టి గట్టు అభివృద్ధికి శాశ్వత ప్రణాళికను రూపోందించి తదనుగుణంగా నిర్మాణాలు కొనసాగేలా ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు, భక్తులు కొరుతున్నారు. అలాగే సమీక్ష సమావేశంలో ఇక్కడ చేపట్టే నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు సమీక్షించి చర్యలుతీసుకోవాలని ఎక్కడ కూడా అవినీతికి అవకాశం ఇవ్వవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కన్నుల పండువగా ధనుర్మాస శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించి స్థానిక పొట్టిశ్రీరాములు సెంటర్‌లో ఉత్సవమూర్తులకు వేధపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అత్యంత కమనీయంగా నిర్వహించారు. శోభాయాత్రలో భక్తులంతా సాంప్రదాయ దుస్తులను ధరించి ఉత్సవాలలో పాల్గొన్నారు. స్థానాచార్యులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, మంత్రపుష్ప నీరాజనాలు, కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను కళ్లకు కట్టినట్లు భక్తులకు వినిపించారు. స్థానాచార్యులు అర్చకులు, అన్నమయ్య భక్త భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంప్రదాయ పాటలు, భజన కీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఈవోలు గుజ్జుల కొండారెడ్డి , ఎంపీ లక్ష్మణ్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ, గుండా ఫనికుమారి, ములకలపల్లి రాంగోపి, యడ్ల విజయ్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, ధనుంజయ, పట్టణ ప్రముఖులు గుండా రమేష్, గొట్టె రామయ్య, కోట సూర్యప్రకాష్‌రావు, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, తండు సైదారత్నం, కామిశెట్టి నందయ్య, కిరణ్‌కుమార్, చేపూరి అనంతరాములు, ముడుంబై జగ న్నాధచార్యులు, శ్రీనివాసాచార్యులు, దామోదచార్యులు, ఎంవీఎన్ ప్రసాద్, నర్సింహమూర్తి, అర్చకులు రాఘువాచార్యులు,రంగబట్టాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీ చార్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

**శోభాయాత్రకు ఘన ఏర్పాట్లు ....**

శోభాయాత్ర సందర్భంగా రామాలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మున్సిపాలిటీ సహకారంతో దేవాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు రోడ్లను పరిశుభ్రం చేసి రంగురంగుల ముగ్గులతో ప్రత్యేకంగా అలంకరించారు. విద్యుత్ శాఖ ద్వారా ప్రత్యేకంగా ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయడం పట్ల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు హర్షం ప్రకటించారు.

**శోభయాత్ర ఆదర్శం- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి .....**

పట్టణంలోని వేణుగోపాల సీతారాంస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిసంవత్సరం శోభయాత్ర నిర్వహించడం అభినందనీయమని వచ్చే పౌర్ణమిలో నిర్వహించనున్న సీతారాంచంద్రస్వామి కళ్యాణమహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించాలని, భక్తులుపెద్ద ఎత్తులో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆలయ ఈవో కొండారెడ్డి, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శాలువ గజమాలతో ఘనంగా సత్కరించారు.

# నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- డివైడర్‌ను ఢీకొన్న కారు
- ముగ్గురు ఖమ్మం జిల్లావాసుల మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు
- మృతుల కుటుంబానికి మంత్రి పువ్వాడ పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు తక్షణ ఆర్థిక సాయం





అజయ్‌కుమార్



**ఖమ్మం, జనవరి 8 (మనం బ్యూరో) :** నల్గొండ జిల్లా కట్టంగూరు శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లావాసులు ముగ్గురు మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను ఖమ్మం జిల్లావాసులుగా గుర్తించారు. క్షతగాత్రులను కామినేని ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ వెళ్తున్న సమయంలో కట్టంగూరు వద్ద డివైడర్‌ను కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఎండి ఇద్దాక్ (21) ఎస్ కే.సమీర్ (21), ఎస్ కే.యాసీన్ (18) మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మంత్రి పువ్వాడ ఖమ్మం నగరంలోని మృతుల కుటుంబాల వద్దకు వెళ్ళి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల పార్థివదేహాలకు నివాళులర్పించారు. ఆయా కుటుంబాలకు ఆదుకుంటామని అన్నారు. మృతులంతా కడు పేదవారి కావడంతో వ్యక్తిగతంగా తక్షణ సహాయం క్రింద ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు, మొత్తం మూడు కుటుంబాలకు రూ. 75 వేలు ఆర్థిక సహాయంను ప్రకటించారు. ఆయా నగదును తన పీఏ సి.హెచ్. రవికిరణ్ చేతుల మీదుగా ఆయా కుటుంబాలకు అందజేశారు. వారి వెంట సుడా చైర్మన్ విజయ్ కుమార్, వెంట కార్పొరేటర్ అలియా షౌకత్ అలీ, ఖమర్, తాజ్‌ఉద్దీన్, తౌసిఫ్, అక్మల్ అలీ, జిలానీ, కాఫిల్, ఇసాక్, ఇజార్, జియాఉద్దీన్, అఫ్సర్, వసీం, సలీం తదితరులు ఉన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో నెల నెలా వైద్య శిబిరం

## – సద్వినియోగం చేసుకోండి : ప్రముఖ వైద్యులు డాక్టర్ సి భారవి



**నేలకొండపల్లి, జనవరి 8 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవన్లో సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే నెల నెల వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.భారవి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక సిపిఎం కార్యాలయం రావెళ్ల భవన్లో నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన వైద్య శిబిర ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ఆ పరిణామ క్రమంలో భాగంగా ప్రజల జీవన శైలి, ఆహార పదార్థాల తయారీ, ఆహార నియమాలలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. సరైన పోషక విలువలు, నాణ్యతలేని ఆహార పదార్థాల వినియోగంతో ప్రజలు బిపి, షుగర్ వంటి వ్యాధులకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బీపీ షుగర్ వ్యాధులకు అవసరమైన వైద్య ఖర్చులు భరించలేక సామాన్య ప్రజానీకం తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవన్ లో సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో నెలనెలా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి జనరల్) మాట్లాడుతూ సిపిఎం కార్యాలయంలో వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా సామాన్య ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేద ప్రజల పక్షాన పోరాడటమే కాకుండా వారి ఆరోగ్య రక్షణ కొరకు సేవాభావంతో ప్రతి నెల వైద్య శిబిరాలు నిర్వహించి వంద రూపాయలకే నెలకు సరిపడా బిపి, షుగర్ మందులను పంపిణీ చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. కరోనా సమయంలో కూడా పార్టీ కార్యాలయాలను ఐసోలేషన్ కేంద్రాలుగా మార్పు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించి అండగా నిలిచిన ఘనత సిపిఎం నాయకులకు ఆ పార్టీ శ్రేణులకే దక్కిందన్నారు. సిపిఎం నాయకత్వం ఆ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కరోనా ఐసోలేషన్ కేంద్రాలలో తాము కూడా వైద్యులుగా వైద్య సేవలు అందించి అండగా నిలవడం ఒక కొత్త అనుభూతిని కలిగించిందన్నారు. భవిష్యత్తులో సిపిఎం వారు చేసే ప్రతి సేవా కార్యక్రమంలో తమ వంతు బాధ్యతగా భాగస్వాములవుతామని అన్నారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఏఎస్ఆర్ వృక్షం డెవలపర్స్ కంపెనీ డైరెక్టర్ హరినాథ్ మాట్లాడుతూ సిపిఎం నాయకత్వం, శ్రేణులు నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ పేరుతో నిర్వహించే వైద్య శిబిరానికి హాజరయ్యే రోగులకు కంపెనీ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు ప్రతి నెల అల్పాహారం అందించడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ తస్లీం ఫాతిమా సయ్యద్ (ఎంబిబిఎస్) డాక్టర్ హస్నేద్ బాబా (ఎంబిబిఎస్) డాక్టర్ పి సుబ్బారావు, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి వెంకటేశ్వర్లు, వీరాచారి, డాక్టర్ అహ్మద్, డాక్టర్ జిడుగు రామబ్రహ్మం, డాక్టర్ బి నాగేశ్వరరావు, స్థానిక ప్రభుత్వాసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, డాక్టర్ సొందుమియా, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, పగిడికత్తుల నాగేశ్వరరావు, బి లక్ష్మి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.